అంబేద్కర్‌కు అవమానం !

- గణతంత్ర దినోత్సవంలో అంబేద్కర్ చిత్రపటం లేకుండానే జెండా ఆవిష్కరణ

అంబేద్కర్ ఫొటో లేకుండా జెండా ఆవిష్కరణ..

లోకేశ్వరం, జనవరి, 26 : మండలంలోని నరసింహ నగర్ తండా గ్రామ పంచాయతీలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ ఫొటో లేకుండానే జెండాను ఎగురవేశారు. అంబేద్కర్‌కు జరిగిన అవమానంపై పలు వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఏడాదిలో రెండు రోజులే..

ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో వేడుకల్లో డీఈఈ రమణ, అధికారులు

బోథ్, జనవరి 26 : బోథ్‌లోని గ్రామీణ నీటి సరఫరా విభాగం సబ్ డివిజన్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడి కార్యాలయాల నిర్వహణను ఆదిలాబాద్‌లోని జిల్లా పరిషత్ సముదాయంలో ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం నుంచే నిర్వహిస్తున్నారు. కాగా ఏడాదిలో రెండు సార్లు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల రోజున అధికారులు ఇక్కడికి వచ్చి జాతీయ జెండాలను ఎగరవేస్తున్నారు. వేడుకలు నిర్వహిస్తున్నారు. కాగా శిథిలావస్థకు చేరుకున్న భవనం స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించి కార్యాలయ నిర్వహణ ఇక్కడి నుంచే జరిగేలా చూడాలని బోథ్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

తల్లిని హత్య చేసిన తనయుడు

ముథోల్, జనవరి, 26 : మద్యం మత్తులో కన్నతల్లిని కుమారుడు హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శనివారం రాత్రి ముథోల్ మండలంలోని ఆష్టా గ్రామానికి చెందిన హీరాబాయి (70)ని చిన్నకుమారుడు గజ్జారాం మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని గొడవ పడ్డాడు. తల్లి నిరాకరించడంతో కోపంతో తల్లిపై దాడి చేయడంతో హీరాబాయి అక్కడికక్కడే మృతి చెందింది. పెద్ద కుమారుడి కొడుకు కేకలు వేయడంతో ప్రజలు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సీఐ మల్లేశ్, ఎస్ఐ సంజీవ్ సంఘటనా స్థలాన్ని పరిశీంచి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. గ్రామస్తులు చందాలు వేసి అంత్యక్రియలు నిర్వహించారు.

బాలాజీ మందిర్‌లో చోరీ

భైంసా, జనవరి, 26 : పట్టణంలోని భైంసా–నిర్మల్ జాతీయ రహదారిలో ఉన్న కైలాష్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో గల బాలాజీ మందిర్‌లో చోరీ జరిగింది. ఆదివారం ఉదయం ఆలయానికి నిర్వాహకులు చేరుకోగా తాళం పగులగొట్టి తలుపు తెరిచి ఉంది. వారు పోలీసులకు సమాచారమివ్వగా ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐ గోపినాథ్ ఆలయానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. ఆలయంలో స్వామివారి కిరీటం, రెండు గ్రాముల బంగారం వస్తువులు, శరగోపం చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

బోథ్ క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఐటీడీఏలో జెండా వందనం చేస్తున్న పీవో ఖుష్బూ గుప్తా

ఆదిలాబాద్‌లో జెండా వందనం చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

భైంసాలో జెండా వందనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖానాపూర్‌లో జెండా వందనం చేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్, నాయకులు

నిర్మల్‌లో విన్యాసాలు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ఘనంగా రిపబ్లిక్ డే

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో అన్ని మండలాల్లో ఊరూరా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా కేంద్రాలతో పాటు అన్ని మండలాల్లో ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, హాస్పిటళ్లు, పోలీస్‌స్టేషన్లు, ప్రైవేట్ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల కార్యాలయాల ఆవరణలో జాతీయ జెండాలను అధికారులు, నాయకులు ఎగురవేశారు.

-నమస్తే నెట్‌వర్క్, జనవరి 26

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

పరేడ్ మైదానంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఎదులాపురం,జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్‌లోని పరేడ్ మైదానంలో ఆయా పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. దేశ భక్తి, జానపద పాటలపై నృత్యాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వేదికపై కలెక్టర్ రాజర్షి షా. ఎస్పీ గౌస్ ఆలం, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం లో ఎస్పీ గౌష్ ఆలం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. రిజర్వ్ పోలీస్ సిబ్బంది గౌరవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, డీసీఆర్బీ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, పట్టణ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రిజ ర్వ్ ఇన్‌స్పెక్టర్లు డీ వెంకటి, టీ మురళి, బీ శ్రీపాల్, తదితరులున్నారు. ఆదిలాబాద్ కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను మాజీ మంత్రి జోగు రామన్న ఎగురవేశారు మొదట శాంతి నగర్‌లో కాలనీ వాసులతో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఖానాపూర్‌లో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. వీజీఎస్ అకాడమీ వద్ద, ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల భవనంలో విశ్రాంతి ఉద్యోగులతో కలిసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఎంపీ గోడం నగేశ్ పాల్గొన్నారు.

బోథ్, జనవరి 26 : బోథ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఐటీడీఏలో..

ఉట్నూర్, జనవరి 26 : ఐటీడీఏ ప్రాంగణంలో ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్‌తో కలిసి ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐటీడీఏ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మండల కేంద్రంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పలుచోట్ల జెండా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ ఇన్‌చార్జి మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్‌లో జెండా ఎగురవేశారు.

యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

నిర్మల్ అర్బన్, జనవరి 26 : మహనీయుల అడుగుజాడల్లో నడవాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. కలెక్టరేట్, క్యాంపు కార్యాలయం, జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయాల్లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్, ఏఎస్పీ రాజేశ్ మీనా, ఉపేందర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కోర్టులో జిల్లా జడ్జి కర్ణ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో జిల్లా అధికారులు జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలలు, కళాశాలలో వేడుకల్లో భాగం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఖానాపూర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

ఖానాపూర్, జనవరి 26: ఖానాపూర్‌లోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీఆర్ఎస్ తరుపున తెలంగాణ చౌరస్తాలో పట్టణ అధ్యక్షుడు గౌరికర్ రాజు ఆవిష్కరించారు. పట్టణంలో పలు చోట్ల జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో జాన్సన్‌నాయక్ పాల్గొని నియోజకవర్గ ప్రజలకు, యువతకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాసర ఆర్జీయూకేటీలో..

ముథోల్, జనవరి, 26 : బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్జీయూకేటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థుల కవాతు, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని చాటాయి.

భైంసా, జనవరి, 26 : భైంసా ఏరియా దవాఖానలో ఆసుపత్రిలో, బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ అవినాష్ కుమార్ జెండాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి విలాస్ గాదేవార్ జెండాను ఆవిష్కరించారు.

ఆదిలాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

విన్యాసాలు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నిర్మల్‌లో గణతంత్ర వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థులు

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

అర్హులందరికీ పథకాలు అందించాలి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

నేరడిగొండ, జనవరి 26 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. ఆదివారం మండలంలోని వాంకిడి గ్రామంలో 4 పథకాల లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఒకప్పుడు వాంకిడి గ్రామ పంచాయతీ చాల పెద్దది అని, కానీ కేసీఆర్ వచ్చాక గ్రామాల్లో మెరుగైన పాలన జరగాలని కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారన్నారు. 161 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 86 మందికి రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అర్హులైన వారందరిని ఎంపిక చేయాలన్నారు. ఈ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే తప్పకుండా చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ అల్లూరి శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, అంబేకర్ పండరి, మండల ప్రత్యేకాధికారి రవికుమార్, ఎంపీడీఓ రజ్వీర్, ఎంపీవో లక్ష్మణ్, ఎంఏవో కృష్ణవేణి, ఏపీయం ఉత్తం, మహిళా సంఘ అధ్యక్షురాలు వనజ, వీడీసీ చైర్మన్ నవీన్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాంకిడి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తాంసి : హస్నాపూర్‌లో తన పేరు రాలేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మహిళ

6 గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజాగ్రహం తప్పదు

కుంటాల, జనవరి, 26 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ సర్కారుపై ప్రజాగ్రహం తప్పదని అర్హులందరికీ పథకాలు అందించాలని ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ అన్నారు. ఆదివారం కుంటాల మండలంలోని విఠాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరికే ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. దశలవారీగా లబ్ధిదారులకు పథకాలు అందించకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఆత్మీయ భరోసాలో అవకతవకలు ఉన్నాయని భూమిలేని ప్రతి కూలీకీ ఆత్మీయ భరోసా ద్వారా ఆదుకోవాలని అన్నారు. భైంసా పట్టణంలో వ్యవసాయ కూలీలున్నారని, వారికి సైతం పథకం వర్తించేలా చూడాలన్నారు. ఉపాధిహామీకి, ఆత్మీయ భరోసాకు లింకు పెట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఎజాజ్ ఖాన్, ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం, డీటీ నరేశ్‌గౌడ్, ఎంఏవో విక్రమ్, ఏపీవో నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి..

బోథ్ (ఇచ్చోడ), జనవరి 26 : అర్హులందరికీ ప్రభుత్వ సక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని నవేగాం గ్రామంలో నిర్వహించిన నాలుగు పథకాల లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియ, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామంలో నాలుగు పథకాల ప్రొసిడింగ్ కాపీలను డీఎల్పీవో ఫణిందర్, తహసీల్దార్ తుకారాం, ఎంపీడీవో రవీందర్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రఘురాం, అనిల్, ఎస్ఐ శివరాం, నాయకులు ఇమామ్, అమృత్‌రావ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ అందిస్తాం : కలెక్టర్ రాజర్షి షా

జైనథ్, జనవరి 26 : ఆదిలాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాలు పట్టణ ప్రాంతాల్లో ఉన్న అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజా పాలన గ్రామసభలో భాగంగా ఆదివారం మండలంలోని పిప్పర్‌వాడలో ఏర్పాటు చేసిన గ్రామసభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో మొదటి విడుతగా ఆయా మండలాల్లోని 17 గ్రామాల్లో ఈ కార్యక్రమం ఈ రోజు కొనసాగుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జే భాస్కర్, తహసీల్దార్ శ్యాం సుందర్, ఎంపీడీవో రవీంద్రనాథ్, డీటీ రాజేశ్వర్, మార్కెట్ చైర్మన్ ఎ.అశోక్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఎ.రుకేశ్ రెడ్డి ఎంపీవో వెంకట్‌రాజ్, ఏపీఎం భగవాండ్లు, మాజీ సర్పంచ్ సంతోష్ రెడ్డి, ఎంపీటీసీ ప్రశాంత్, ఏపోలు పూజ, అష్రఫ్ అహ్మద్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాంసి మండలంలో..

తాంసి, జనవరి 26 : తాంసి మండలంలోని హస్నాపూర్ రైతు వేదికలో కలెక్టర్ ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులు కలెక్టర్‌కు వినతి పత్రాలు అందించారు. అర్హులకు పథకాలు అందేలా దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి, వ్యవసాయ అధికారి రవీందర్, ఎస్సై రాధిక, మాజీ సర్పంచ్ అలాలి జ్యోతి నర్సింగ్ , నాయకులు రాంచందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పత్రాలను అందజేసి ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఇంద్రవెల్లి, జనవరి26 : మండలంలోని ఘట్టేపల్లిలో లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తాతో కలిసి సంక్షేమ పథకాల పత్రాలు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో రాథోడ్ రవీందర్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తం, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం రాథోడ్ రామారావ్, గ్రామస్తులు కుమ్ర మోహన్‌రావ్, పవార్ దూద్‌రాం, ఆత్రం గోవింద్‌రావ్, కుమ్ర రాంషావ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుద్దగూడలో..

ఉట్నూర్ రూరల్, జనవరి 26: మండలంలోని పెద్ద సుద్దగూడ 4 పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రొసిడింగ్ పత్రాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తాతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో సుదార్శన్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ జైవంత్‌రావు, ఏపీవో రజినీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆత్రం తిరుపతి, రాధాబాయి, వెడ్మ కొద్దు, అధికారు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

కుంటాల : పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా ఐసీటీసీకి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు

భైంసా, జనవరి, 26 : భైంసా పట్టణంలోని ఏరియా దవాఖానలో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ ట్రెయినింగ్ (ఐసీటీసీ) కేంద్రానికి టీజీఎస్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును ప్రదానం చేసింది. ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఐసీటీసీ కేంద్రం ద్వారా వ్యాధి నియంత్రణపై ప్రజలను చైతన్య పరచడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పనితీరులో మంచి పరిణతిని ప్రదర్శించినందుకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. ఐసీటీసీ కౌన్సిలర్ విలాస్, ల్యాబ్ టెక్నీషియన్ తోఫిక్ అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వీరిని ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్ అభినందించారు.

శిల్ప కళాధామానికి దక్కిన గౌరవం

ప్రశంసా పత్రం అందుకుంటున్న సాయిశ్యాం

కుభీర్, జనవరి 26 : కుభీర్‌లోని శిల్ప కళాధామానికి గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రం నిర్మల్‌లో జరిగిన కార్యక్రమంలో వ్యవస్థాపకుడు ప్రముఖ శిల్ప కళాకారుడు పర్వతీవార్ సాయిశ్యాంకు కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకీ షర్మిల ఉత్తమ కళాకారుడిగా గుర్తించి ప్రశంసా పత్రం అందించారు. శిల్ప కళాధామం నెలకొల్పి పలువురికి ఉపాధిని కల్పిస్తూ మట్టి, కర్రలతో విగ్రహాలను చెక్కుతూ కళాకారుడిగా తనదైన ముద్ర వేసుకున్నాడు. సాయిశ్యాంను ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్, బీఆర్ఎస్ మండల నాయకుడు ఉద్యమకారుడు పుప్పాల పీరాజీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, బీఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్, గ్రామస్తులు, తదితరులు అభినందించారు.

పేదల కోసం అంబులెన్స్ సేవలు

అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, డా. శశికాంత్

కుంటాల, జనవరి, 26 : కన్న ఊరిపై మమకారంతోనే ఉచిత వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చామని నిర్మల్ స్వప్న హాస్పిటల్ అధినేత డాక్టర్ నాలం శశికాంత్ అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుంటాల మండల ప్రజల సౌకర్యార్థం ఆయన మండల కేంద్రంలో ఉచిత అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆదివారం గజ్జలమ్మ ఆలయ ఆవరణలో అంబులెన్స్, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఊరుపై మమకారంతో నాలం సాయన్న కుటుంబం మండలానికి ఉచిత అంబులెన్స్, వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ దత్తు, జీవీ రమణారావు, అప్క గజ్జారాం, శంకర్ గౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు సుదర్శన్, రమేష్ గౌడ్, డాక్టర్లు స్వప్న, రవీందర్ నాయక్, ప్రణవి, మల్లేశ్ పవార్, ధృవన్, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

పీచరలో బ్లాంకెట్లు పంపిణీ చేస్తున్న ఏఎస్పీ కాజల్

నేరడిగొండ, జనవరి 26 : మారుమూల గ్రామాల ప్రజలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సూచించారు. ఆదివారం మండలంలోని పీచర, నాగమల్యాల్, అద్దాల తిమ్మాపూర్, గోవిందపూర్, లక్ష్మీపూర్ గ్రామాల ప్రజలకు బ్లాంకెట్లు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, యువకులకు వాలీబాల్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడుపవద్దని సూచించారు. ఇక్కడ ఇచ్చోడ సీఐ భీమేష్, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది, గ్రామస్తులున్నారు.

నాగోబా పూజలపై చర్చలు

పూజలు చేసి మొక్కుతున్న మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి, జనవరి 26 : గోదావరి పవిత్ర గంగాజలం (ఝరి)తో ఈ నెల 24న రాత్రి మండలంలోని కెస్లాపూర్ మర్రిచెట్ల వద్దకు చేరుకున్న మెస్రం వంశీయులు అక్కడే గుడారాలు ఏర్పాటు చేసుకొని కుటుంబ సమేతంగా విశ్రాంతి పొందుతున్నారు. శనివారం రాత్రి మెస్రం వంశీయుల పటేళ్లు మర్రిచెట్లకు చేరుకున్నారు. మెస్రం వంశీయుల పెద్దలు, మహిళలు, పురుషులు వేర్వేరుగా కూర్చుని కచేరి నిర్వహించి, నాగోబా పూజలపై చర్చించారు. శనివారం రాత్రి మెస్రం గంగారాం, మెస్రం రాము ఇద్దరు వేర్వేరుగా కిక్రి వాయిస్తూ పాటల ద్వారా నాగోబా చరిత్రను వివరించారు.

వాటర్ ప్యూరిఫయ్యర్ విరాళం

సోన్, జనవరి 26 : నిర్మల్ మండలంలోని మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఆదివారం బ్యాంకు ఆఫ్ బరోడా వారి సౌజన్యంతో రూ.12 వేల విలువైన వాటర్ ప్యూరిఫయ్యర్‌ను అందించారు. దేవరకోట మాజీ చైర్మన్ అమెడ కిషన్ విద్యార్థులకు పెన్నులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవ్‌గౌడ్, ఉపాధ్యాయులు నాగరాజు, గిరీష్‌కుమార్, వీడీసీ సభ్యులు, కోటగిరి శ్రీధర్, సూర్యనారాయణ, రాజు, వినోద్, బ్యాంకు ఆఫ్ బరోడా నిర్మల్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

కుంటాల, జనవరి, 26 : మండలంలోని రాజాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పా